# పేరులో ఏముంది?


బులుసు సాయిరాం

**నేను ఆరడుగుల అందగాడ్ని కాను. అజానుబాహుడ్ని అంత కంటే కాను. పొట్టి కాదు, పొడుగు కాదు. మధ్యలో వుంటాను.**

ఎర్రటి ఎరుపు కాదు, నల్లటి నలుపు కాదు. చామన చాయ. ఇవి నా వివరాలు. పోతే, నే నీ మధ్య ఓ అమ్మాయిని చూశాను. రోజూ చూస్తున్నాను. ఆ అమ్మాయి మా ఇంటిపక్క లెక్చరర్ గారింటికి ఇంగ్లీషు ట్యూషను కొస్తుంది.

ఆ అమ్మాయే కాదు– చాలా మంది అమ్మాయిలొస్తారు. అబ్బాయిలు కూడా వస్తారు. కానీ ఎందుకో ఆ అమ్మాయినే చూడాలనిపిస్తుంది. ఏదన్నా కారణం చేత ఓ రోజు ఆ అమ్మాయిని చూడలేదనుకోండి. ఆ రోజంతా ఒకే వెల్తిగా వుంటుంది. డల్‌గా వుంటుంది. దీనికి మీరే పేరెట్టి అయినా పిలవండి. నాకనవసరం. అలా అని ఆ అమ్మాయి కంటె అందగత్తెలు లేరనికాదు. పుర్రెకో బుద్ధీ జిహ్వకో రుచి. ఆ అమ్మాయికేం పెద్ద కొట్టొచ్చే ఆకారం లేదు. సన్నగా. నాజూగ్గా. పచ్చగా. ముట్టుకుంటే కందిపోయేలా వుంటుంది. ఇది అతిశయోక్తి కాదు ఇంతెందుకు– ఒక్క మాటలో చెప్పాలంటే గాజు బొమ్మలా వుంటుంది. ఆ అమ్మాయిలో ఏం చూసి ప్రేమించావు అని ఎవరైనా నిలదీసి అడిగితే మాత్రం నా దగ్గర నుంచి సమాధానం రావడం కష్టమే. పరస్త్రీలను కేవలం అక్కలుగానో, చెల్లెళ్ళుగానో భావించకపోయినా, నీచంగా మటుకు ఆలోచించే వాడ్ని కాను.

అసలు నా వుద్దేశంలో ప్రేమించే ప్రతి వాడుకవైనా అయుండాలి లేదా చిత్రకారుడన్నా అయుండాలి. కాని నేను కవినీ కాను. చిత్రకారుడ్ని అంతకంటే కాను. (అయితే నేను ఫొటోలని కలరు చెయ్యగలను. బాగా చేస్తాననే నేను అనుకుంటాను.)





ఆ అమ్మాయి పేరేమై వుంటుంది?
నీలిమా?
నీలా?
చంద్రా?
ఉషా?

నాకటువంటి పేర్లంటే ఇష్టం. అందుకే నా మనసు అలా యోచన చేసింది. కాని నేను వూహించుకున్న పేర్లల్లోనే ఆ అమ్మాయి పేరుంటుందని ఏమిటి గారంటీ? ఓ అమ్మాయి పేరు సుందరి అని వుందనుకోండి; ఆ అమ్మాయి రూపం సరిగ్గా ఆ పేరుకి వ్యతిరేకంగా వుండచ్చు కదా!

ఓసారి మా ఫ్రెండ్ వాళ్ళ చెల్లెల్ని పరిచయం చేశాడు. పేరు "కాళీ"ట. నేను అదిరిపోయాను. దేశం పేర్లకి గొడ్డుపోయినట్టు ఇదెక్కడి పేరు నాయనా అని వాడ్ని అడిగాను. ఏదో మొక్కుందని. అందుకనే అలా పెట్టవలసివచ్చిందని చెప్పాడు కాని, నేను సమాధానపడలేకపోయాను. అమ్మాయి మాత్రం పేరులా లేదనుకోండి. అది వేరే విషయం. అలాగే ఈ అమ్మాయి పేరు కూడా అలాంటి పేర్లల్లో ఏదో ఒకటి ఎందుకు కాకూడదు? పోనీ ఆ అమ్మాయి పేరు తెలీకపోతే మాత్రమేం? నా ముద్దు పేరు "అమ్మలు" వుందిగా! అయినా నేములో నేమున్నది అన్నట్లు పేరులో ఏముంది?

ఆ అమ్మాయి వచ్చే టైముకి ఎదురుగుండా కిటికీదగ్గర కుర్చీలో కూచునేవాడ్ని. కాని ఆ అమ్మాయి రాగానే ఎందుకో వెంటనే లేచి వెళ్ళిపోయేవాడ్ని. ఆ అమ్మాయి మొహంలోకి కాసేపు చూడాలనిపించేది కాని. సాహసించలేకపోయేవాడ్ని. అలా నోరు వెళ్ళబెట్టుకుని వెధవలా చూస్తే ఆ అమ్మాయి ఏమన్నా అనుకుంటుందేమోనని భయం.

ఆ అమ్మాయి తనతోటి అమ్మాయిలతో



కూడా ఎక్కువగా మాట్లాడినట్టు కనిపించదు. ఒంటెత్తు గుణం కలదా లేక ఎక్కువగా మాట్లాడితే ఎనర్జీ తగ్గిపోతుందన్న ఆరోగ్య సూత్రాన్ని పాటిస్తుందా?

రోడ్డంతా వదలిపెట్టి ఒక వారగా తల కాయ భూమిలోకి వంచేస్తుని మరీ నడుస్తుంది. ఈ రోజుల్లో చాలా మంది అమ్మాయిలు పాంట్లు తొడుగుతున్నారు. ఒకవేళ ఓణీలు వేసినా జానెడు బెత్తెడు. ఈ అమ్మాయి పాంట్లు వెయ్యదు సరికదా వేసుకున్న పవిట మోకాలి దాటి వస్తుంది. ఏవిటీ ఆ అమ్మాయికి ఫ్యాషన్ తెలీదా?

ఆ అమ్మాయితో కాసేపు మాట్లాడాలని పించేది. కానీ ఆ అవసరమే రాలేదు. పోనీ నోట్సులు తీసుకుని వాటిల్లో ఏదన్న పెడదావా అంటే (చీటీలు. గిటీలు వగైరా వగైరా) నాదీ ఆ అమ్మాయిదీ ఒక క్లాసు కాదు. ఆ అమ్మాయికి నేను రెండేళ్ళు సీనియర్ని చదువులో. వయసులో ఎంతో తెలీదు. బహుశా మూడు లేక నాలుగేళ్ళు అయుండొచ్చు. ఫరవాలేదు సరిపోతుంది.

ప్చ్! సినిమాల్లోను కథల్లోను ఎంత టక్కున ప్రేమించేసుకుంటారో? కానీ అనుకున్న వన్నీ తకతకా అయిపోతే జీవితంలో ఇంక థ్రిల్ ఏవుంటుందో చెప్పండి?

పోతే, ఆ అమ్మాయి వాళ్ళు వున్నవాళ్ళా లేనివాళ్ళా. వుండీ లేనటువంటి మధ్య తరగతి వాళ్ళా? మొహం చూస్తే వున్నవాళ్ళలానే కనిపిస్తున్నారు.

తరువాత ఆ అమ్మాయి కులం గోత్రం. అఫ్కోర్స్ నాకా పట్టింపులేవీ లేవనుకోండి. కానీ నాకు పెద్దవాళ్ళనే వాళ్ళు ఒకరు వున్నారు కదా? ఎలాగూ నాకీ సంవత్సరంతో డిగ్రీ అయిపోతుంది, ఉద్యోగం వచ్చింతరువాతే పెళ్ళి పెటాకులూనూ! వుద్యోగం సద్యోగం లేకుండా పెళ్ళి చేసుకుని పెళ్ళాం కనీసవసరాలకి కూడా తల్లి దగ్గర తండ్రి దగ్గర చెయ్యి చాపటం మహా అసహ్యంగా వుంటుంది. పైగా పెళ్ళానికి కూడా లోకువయిపోతాను కదా! ఆ తరువాత ఒకదాని తరువాత ఒకటి వరుసగా ఫాలో అవుతాయి. అంచేత ఉద్యోగం వచ్చిం తరువాతే పెళ్ళి.

అవునూ-నేనప్పుడే పెళ్ళివరకువచ్చాను! అసలు ఆ అమ్మాయి నా గురించి మనసులో ఏవనుకుంటూందో! కొంపదీసి ఆ అమ్మాయి మనసులో ఏ తెలుగు సినేమా లేక కథలో హీరోగాని తిష్టవేసుకు కూచో లేదు కదా. లేకపోతే అసలు పెళ్ళే ఇష్టం లేదా? ఏమో! ఏం చెప్పగలం. ఇప్పుడు ఇదొక ఫాషనయిపోయింది. ప్చ్! ఆ అమ్మాయి మనసు నాకెలా తెలుస్తుంది?

నా వీక్నెస్ని నేను నిర్భయంగా ఒప్పుకుంటున్నాను. నాకు ఆలోచనలు జాస్తి. ఉదాహరణకు ఓచిన్న సంఘటన చెప్తాను. ఓసారి నావొంటిమీద మచ్చఎలా వచ్చిందో వచ్చింది. చాలా రోజుల వరకు పోలా. నేనేమందూ వాడలేదు. ఆ మచ్చా పోలేదు. నాకు ఆలోచనలు ప్రారంభం అయ్యాయి.

# సంఖ్యా వినోదం

రెండు సంఖ్యలను కూడినా. హెచ్చవేసినా కూడా ఒకే విలువ యిచ్చే సంఖ్యలు అనంతంగా వున్నాయి అని గత వారం చెప్పుకున్నాం. ఇప్పుడు వాటిని వివిధ రూపాల్లో చూద్దాం.

$$3 + 1\frac{1}{2} = \frac{9}{2}$$
$$3 \times 1\frac{1}{2} = \frac{9}{2}$$

$$4 + 1\frac{1}{3} = \frac{16}{3}$$
$$4 \times 1\frac{1}{3} = \frac{16}{3}$$

$$5 + 1\frac{1}{4} = \frac{25}{4}$$
$$5 \times 1\frac{1}{4} = \frac{25}{4}$$

$$6 + 1\frac{1}{5} = \frac{36}{5}$$
$$6 \times 1\frac{1}{5} = \frac{36}{5}$$

ఇలా ఎన్నైనా రాయవచ్చు. మరి కొన్ని:

$$10 + 1\frac{1}{9} = 10 \times 1\frac{1}{9}$$

$$100 + 1\frac{1}{99} = 100 \times 1\frac{1}{99}$$

$$1000 + 1\frac{1}{999} = 1000 \times 1\frac{1}{999}$$

వీటిని రాయటం యెలాగో మీకు తెలియకపోతే. యీ మిశ్రమ భిన్నాలన్ని. అపక్రమ భిన్నాలుగ మార్చి పరిశీలిస్తే. యిటువంటి సమీకరణాలు రాయటానికి సూత్రమేమిటో బోధపడుతుంది.

●

$$1 \times \frac{1}{2} = 1 - \frac{1}{2}$$

$$2 \times \frac{2}{3} = 2 - \frac{2}{3}$$

$$3 \times \frac{3}{4} = 3 - \frac{3}{4}$$

$$4 \times \frac{4}{5} = 4 - \frac{4}{5}$$

ఇలా ఎన్నైనా రాయవచ్చు.

●

$$\left(1 + \frac{1}{3}\right) \div \frac{2}{3} = \left(1 + \frac{1}{3}\right) + \frac{2}{3}$$
$$\left(2 + \frac{1}{4}\right) \div \frac{3}{4} = \left(2 + \frac{1}{4}\right) + \frac{3}{4}$$
$$\left(3 + \frac{1}{5}\right) \div \frac{4}{5} = \left(3 + \frac{1}{5}\right) + \frac{4}{5}$$
$$\left(4 + \frac{1}{6}\right) \div \frac{5}{6} = \left(4 + \frac{1}{6}\right) + \frac{5}{6}$$

ప్రశ్న (13) : A. N. R అంటే ఎవరు?

ప్రశ్న (14) : రెండు మేకులకు. తాడు రెండు చివరలను కట్టి వదిలితే. ఆ తాడు ఏ ఆకారంలో వుంటుంది?

**తెలుసుకోండి**

దశాంశ భిన్నాలన్నిగూర్చి తొలిసారిగా పుస్తకం ప్రచురించి కేవలం మూడు శతాబ్దాలకు కొంచెం పైగ అయింది.

**క్రితం వారం ప్రశ్నలకు జవాబులు**

ప్రశ్న (11) : Congruence రేఖా ఖండాలకు (Segments). equality సంఖ్యలకు వాడతారు.

ప్రశ్న (12) : దీనికి సమాధానం. గత వారపు వ్యాసంలోని రెండో సంఖ్యా వినోదంలో గుప్తమైవుంది. గమనించండి.

—జగన్మోహనరావు

కొంపదీసి ఇదేవన్నా కుష్ఠురోగ మారంభమా? మా వంశంలో అటు గాని ఇటు గాని ఎవరికీ లేదే నాకు దాపురించిందేవిటి చెప్మా. ముదిరిపోతే ఏవిటి చెయ్యడం? ఆత్మహత్యే కదా శరణ్యం! ఇలా ఇలా పోయాయి నా ఆలోచనలు. తరువాత డాక్టర్ని కలవటం. మందులు వాడడం ఆ మచ్చ మాయమవడం అవన్నీ తరువాత జరిగాయనుకోండి. ఈ నా "వీక్‌నెస్సే" నేను పైన రాసిందంతా ఆలోచింప చేసింది.


..................

ఆ అమ్మాయితో కాసేపు మాట్లాడాలనిపించేదని. కానీ నాకా అవకాశం రాలేదని చెప్పానుకదా. ఆ అవకాశం ఒక రోజు వచ్చింది. పక్క లెక్చరర్‌గారు వాళ్ళ ఏదో ప్రోగ్రాము వేసుకుని ట్యూషను పిల్లలికి ఇవాళ ట్యూషను లేదని చెప్పమని నాకు పురమాయించారు. ఆ రోజు నా సంతోషం వర్ణశక్యం కాదు. ఎప్పటిలాగా కుర్చీలో కూచున్నాను. కాపోతే కొంచెం నీట్‌గా తయారయి. ఆ అమ్మాయి వచ్చింది. రోజులాగే మా కిటికీ పక్కగా వున్న అరుగుమీద కూచుంది. ఆ అమ్మాయి మొహంలోకి కాసేపు చూసే అదృష్టం ఆ రోజు లభించింది. ట్యూషను లేదని చెప్పాననుకోండి. వెంటనే వెళ్ళిపోతుంది. అందుకనే తేలుకుట్టినదొంగలాగఏంమాట్లాడకుండా కూచున్నాను. ఇంతలో సన్నగా దగ్గు వినిపించింది. ఈ దగ్గుకి కారణం ఏవై వుంటుంది చెప్మా! జలుబు చేసిందా లేక తన వునికిని గుర్తు చెయ్యటానికా? మొహం తిప్పుకుండా దొంగ చూపంటారు చూడండి సరిగ్గా అలాగే చూసేను. ఆ అమ్మాయి కూడా సరిగ్గా అలాగే చూసింది. వెంటనే నాచూపు మరల్చుకున్నాను. ఇంక తప్పదనుకుంది కాబోలు "ఏమండీ మాష్టారు లేరా? ట్యూషను లేదా?" అని తియ్యగా అడిగింది. వెంటనే నాకు కోయిల గుర్తుకొచ్చింది. సారీ! కోయిల కాదు. కోయిల కంఠం. "లేదండీ" అన్నాను చావు కబురు చల్లగ చెప్పినట్టు. "మరేవండీ ఇందాకే చెప్పలేదు" అని కొంచెం నిష్ఠూరంగా అనేసి వెళ్ళిపోయిందిః చెప్పలేనంత ఆనందం వేసింది నాకారోజు. చంద్రుడిమీద మొట్టమొదటి సారి కాలు పెట్టిన మానవుడు కూడ బహుశ ఇంత ఆనందం పొంది వుండకపోవచ్చు.

నా రెండు కోరికలు నెరవేరాయి. అదే ఆ అమ్మాయి మొహం లోకి కాసేపు చూడట మొకటి. మాటాడడ మొకటి. కానీ పేరు మాత్రం తెలీలేదు. పోనీ పేరు తెలీపోతే మాత్రమేం? నా ముద్దు పేరు

"అమ్మలు" వుందిగా! అయినా నేను ప్రేమిస్తోంది ఆ అమ్మాయిని కాని పేరుని కాదుగా!

రోజులు నెలలు గడిచాయి. నా పరీక్ష లయిపోయాయి. ఆ అమ్మాయి ట్యూషను అయిపోయింది. సెలవలకి నేను మా మామయ్య వాళ్ళవూరు మద్రాసు వెళ్ళాను. అక్కడికి వెళ్ళిన మూడు నాలుగు రోజుల వరకు అలవాటు చొప్పున కిటికీ ఎదురుగుండా కూచునేవాడ్ని. మా మామయ్య వాళ్ళఇంటికెదురుగావున్నవాళ్ళఇంట్లోకూడ ఓ అమ్మాయి వుందిగాని ఆ అమ్మాయిని చూస్తే ఆడదాని మీదవుండే కోరిక, వాంఛ, మమకారం అన్నీ దెబ్బకి చచ్చూరుకుంటాయి.




* * *

రెండునెలల తరువాత మళ్ళీ మావూరు చేరాను. ఆ రోజు సాయంత్రం మామూలుగా కిటికీ దగ్గర కుర్చీలో కూచున్నాను! ఇంతలో మా ఇంటిపక్క లెక్చరర్ గారు ఫ్యామిలీతో సహా ఎక్కడికో బయలుదేరారు కానీ. ఈసారి ట్యూషను పిల్లలకి ట్యూషన్ లేదని చెప్పమని నాకు పురమాయించలేదు. ఆ మర్నాడు చందుని (వాళ్ళబ్బాయి) అడిగాను. నిన్న ఎక్కడికెళ్ళారు అంత ఆలశ్యంగా ఇల్లు చేరారని-

"అదే....మా నాన్న దగ్గరకి ట్యూషన్ కొస్తుంది ఓ అమ్మాయి. సన్నగా. పచ్చగా నాజూగ్గా వుంటుందనే వాడివి నువ్వు-ఆ అమ్మాయి పెళ్ళికి" అన్నాడు.

నేను షాక్ తిన్నాను. తేరుకుని "అంత తొందర పడిందేరా పెళ్ళికి వయసయిపోయినట్టు" అన్నా నీరసంగా.

"ఆ! ఇంటర్ తప్పిందట. ఇంక చదువుమీద కూడ పెద్ద ఇంటరెస్టు లేదుట. వూరికే కూచోపెట్టటం ఎందుకని పెళ్ళి చేశేరుట వాళ్ళవాళ్ళు."

"ఆ అమ్మాయి పేరేమిటో" అడిగాను.

"ఆ అమ్మాయిపేరు.. పేరు.." అని నాలుగుసార్లు గొణిగి "ఆగు చెప్తా" అని లోపలికి వెళ్ళి పెళ్ళి శుభలేఖ తీసుకొచ్చి శైలజని చెప్పాడు.

నామూడో కోరిక కూడ నెరవేరింది. అదే పేరు తెలుసుకోవటం. పోతే నాలుగో కోరిక మాత్రం తీరలేదు. తీరదు కూడా!

# రోజంతా తుమ్ముతూ గడపకండి



జలుబు వల్ల ఒక మంచి రోజును పాడవనివ్వకండి. ముక్కు కారడం, ఛాతీలో కఫం మరియు తలభారం. ఇవన్నీ జలుబు లక్షణాలు. మీరు బాధపడుతారు. ఒక మంచి రోజు పాడవుతుంది. మరి అలాంటప్పుడు తెలివైన పని ఎందుకు చేయకూడదు? కోల్డరిన్ వాడి చూడండి. ఇది ప్రత్యేకంగా తయారు చేయబడిన జలుబు బిళ్ల. ఎంతో అనుకూలమైనది. ఎంతో ఉపశమనం ఇస్తుంది.




జలుబుతో బాధ పడటం ఎందుకూ?
కోల్డరిన్ తీసుకోకూడదూ?

CASBC-111-124 TEL